


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 25 డిసెంబర్ 2025 పేజీలు 10


# ఇన్సిడెంట్ ఫ్రీ ఇయర్

- మంచి వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు : సీపీ సుధీర్ బాబు
- డ్రగ్స్ వినియోగం మీద ఉక్కుపాదం
- మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు
- నూతన సంవత్సర వేడుకల్లో ఔట్ డోర్ ఈవెంట్లలో డీజేకు అనుమతి లేదు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ గా జరుపుకోవాలని కోరుకుంటున్నా అని రాచకొండ సిపి సుధీర్ బాబు స్పష్టం చేశారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల పై బుధవారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాచకొండ పరిధిలోని పబ్ లు, బార్లు, రెస్టారెంట్స్, ఫామ్ హౌస్ లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.నూతన సంవత్సరం రోజు ఒక్క యాక్సిడెంట్ కూడా జరగకూడదు.. ఏ ప్రాణం పోగుడదు, భూమి పై రక్తం చిందకూడదనీ కోరుకుంటున్న అని పేర్కొన్నారు.ఈ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

మిగతా 2లో

జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా

# మాసోత్సవాలు

దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలవాలి

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జనవరి ఒకటవ తేదినుంచి నెల రోజులపాటు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాల్లో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టాలని,అందుకు సంబంధించిన కార్యచరణను రూపొందించాలని రాష్ట్ర రవాణా శాఖ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం తన కార్యాలయ ఛాంబర్‌నుంచి ప్రత్యేకంగా రవాణా శాఖ అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో పేర్కొన్నారు. ప్రతి గ్రామంనుంచి రాజధానివరకు ఉన్న ప్రతి స్కూల్,,కాలేజీల్లో రవాణా శాఖ అధికారి స్వయంగా వెళ్ళి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి రోడ్డు నిబంధలనపై వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాలవల్ల 20 మందివరకు మరణిస్తున్నారని,మరణాల రేటును జీరోకి తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కల్పించాలని, ఎన్.ఎస్.ఎస్.,లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్‌లనుకూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి,వారిని జనవరి,26వ తేదిన జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రులు,ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులు, నూతనంగా ఏన్నికైన గ్రామ సర్పంచ్‌లు పాల్గొనేలా ఆర్టీఏ సభ్యులు ఆహ్వానించాలన్నారు. విద్యార్థులు,లారీ,స్కూల్ బస్ డ్రైవర్లు,అంబులెన్స్ డ్రైవర్లతోపా టు ప్రధానంగా డాక్టర్లను భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. బి.సి.ఏస్సీ,ఏస్టీ,మైనార్టీ సంక్షేమ పాఠశాలల విద్యార్థులుకూడా తప్పని సరిగ్గా పాల్గొనేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో రోడ్డు భద్రతా ర్యాలీలు, వాక్ థన్‌లు,హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు,రిపబ్లిక్ డే వేడుకల్లో రవాణా శాఖ శకటాల ప్రదర్శన,రంగోలి పోటీలు,

మిగతా 2లో

# మౌలిక వసతుల కల్పనకు కృషి

## ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తు, వారి అవసరాలకు అనుగు ణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నా మని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 132 జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరా బాద్ లోని వుడ్స్ ఎంక్లేవ్ నందు దాదాపు 90లక్షల రూపాయల వ్యయ ంతో నిర్మించిన సీసీ రోడ్డు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆ యన మా ట్లాడుతూ మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివృద్ధి సాధ్యమని,

మిగతా 2లో



## క్రిస్మస్‌ను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : క్రైస్తవ సోదరులు, ప్రజలు క్రిస్మస్ పండుగ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన శేరిలింగ ంపల్లి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. మతాల మధ్య ఐక్యత, సామరస్యమే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపని, ప్రజలంతా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవడం నిజమైన అభివృద్ధికి సంకేతమన్నారు.

## అంబర్ నగర్ పోచమ్మ, మైసమ్మ పూజలో పాల్గొన్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట అంబర్ నగర్‌లో పోచమ్మ మైసమ్మ ఆలయంలో ఈ రోజు ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి మరియు వెంకటస్వామి నాయకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, మేకల కీర్తి హర్ష కిరణ్, నరేందర్ నేత, నిర్సంగరావు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి, వెంకటస్వామి అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పోచమ్మ మైసమ్మ ఆలయం ఎంతో చరిత్ర కలదని, మహిమలు గల్ల తల్లులని బస్తీ ప్రజల చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. బస్తీ, మరియు ఆలయ అభివృద్ధి కోసం అందరం కలిసి ముందుకెళ్దామని మేకల సారంగపాణి అన్నారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ ఇయర్

**మొదటి పేజీ తరువాయి :**

ట్రాఫిక్, ఎస్ఓటి, షి టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని తెలిపారు. ఔట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్ లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని పేర్కొన్నారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా నిరోధించడానికి తమ షి టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామని కమిషనర్ పేర్కొన్నారు. పబ్ లు, బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయం లోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని, షాపులు, పబ్ లు, రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీ లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్ లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదన్నారు. రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు .మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్థరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా మరియు ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, ఎల్.బి నగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్, ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎస్బి డీసీపీ జి నరసింహారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బుక్ వాక్!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను పురస్కరించుకుని పుస్తకపఠనంపై అభిరుచి పెంచేందుకు బుక్ వాక్‌ను ఫెయిర్ నిర్వహించింది. కే.రామకృష్ణారావు (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి), తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా.రియాజ్ , బుక్‌ఫెయిర్‌నిర్వాహకులు,కవులు,రచయితలు,పుస్తకప్రియులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్ నుండి బుక్‌ఫెయిర్‌వరకు ఈ ర్యాలీ సాగింది. డిజిటల్ యుగంలోనూ పుస్తకం తన ప్రశస్తిని కొనసాగిస్తుందని కే.రామ కృష్ణారావు పేర్కొన్నారు. మానవ నాగరికత సాధించిన ప్రగతిని పరిచయం చేసుకోవడం కోసం గ్రంథాలయాలను సంద ర్శించాలని రియాజ్ కోరారు. పుస్తక పఠనం ఒకే జీవతానికి వేల జీవితాల అనుభావాన్ని ఇస్తుందన్నారు.లైబ్రరీలో రూ.150చెల్లించి లైబ్రరీ సభ్యత్వం తీసుకోవాలని, పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్ళి చదువుకునే అవకాశం ఉందని రియాజ్ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**మొదటి పేజీ తరువాయి :** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, వుడ్స్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణ, జనరల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**మొదటి పేజీ తరువాయి :**సీటు బెల్ట్,కంటి పరీక్షలు,రక్తదాన శిబిరాల క్యాంపులు,పాఠశాల బస్సుల భద్రతా తనిఖీలు,పాదచారుల భద్రత అవగాహన,ఓవర్ లోడింగ్,విద్యార్థులకు వర్క్ షాపులు తదితర కార్యక్రమాలను జిల్లా రోడ్ సేఫ్ట కమిటీ సమావేశంను ఏర్పాటు చేసి,జిల్లా కలెక్టర్ సమక్షంలో చేయాల్సిన కార్యచరణపై ప్రత్యేకంగా చర్చించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా శాఖ కమీషనర్ ఇలాంబర్తి,జె.టి.సి.లు చంద్రశేఖర్‌గౌడ్,రమేష్, శివ లింగయ్య,డి.టి.సి. లు,ఎం.వి.ఐ.లు,ఏ.ఎం.వి.ఐ.లు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు : రవీందర్ యాదవ్



హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : క్రీస్తు బోధనలన్నీ మన జీవితానికి మార్గదర్శకాలని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన శేరిలింగంపల్లి ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులు, ప్రజలు క్రిస్మస్ పండుగ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.

## దర్శనం



బ్రేక్ దర్శనం లో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, సాహితీ, ప్రవీణ్, సౌరభ్, రోషిణి, సుక్రిత్, సుముఖ్, మూర్తి, తదితరులు. దేశం సుభిక్షంగా ఉండాలని స్వామిని కోరుకున్నట్టు గీతా మూర్తి తెలిపారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# విశిష్ట వ్యక్తులకు పురస్కారం

ప్రసిద్దులైన ప్రముఖుల వివరాలు తెలపండి

వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె.మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాబోయే సంక్రాంతిని పురస్కరించుకొని వనస్థలిపురం లో వివిధ రంగాలలో విద్య, విజ్ఞానం, కళలు, క్రీడలు, యోగా, సామాజిక సేవ, పరిశోదన వంటి రంగాలలో విశిష్ట కృషి చేసిన వ్యక్తులకు గౌరవ పురస్కారం చేయాలని సంకల్పించినట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. ఈ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 60 సంవత్సరాలు పై బడిన వారి సమాచారాన్ని (స్త్రీ, పురుషులు ఎవరైనా సరే) వారి పేర్లు, వారి ఫోన్ నెంబర్‌లు వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే విషయాన్ని నాకు వ్యక్తిగతంగా కానీ, ఫోన్ ద్వారా కానీ లేదా వాట్సాప్ ద్వారా కానీ ఫోన్ నెంబర్ 8919416798 కు తెలియజేయాలని తద్వారా మా సంకల్పానికి చేయూతను ఇవ్వాల్సిందిగా మూర్తి కోరారు.

## అరోరా పీజీ కాలేజీ ఎన్ఎస్ఎస్ సెల్ ప్రారంభం

హెల్త్ క్యాంపు నిర్వహణ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః అరోరా పీజీ కాలేజీ .(ఎంబీఏ) ఎన్ఎస్ఎస్ సెల్‌ను ప్రారంభించారు. హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఓయూకు అనుబంధంగా ఈ సెల్ పనిచేస్తుంది.'నాట్ మీ,బట్ యూ' సందేశంతో ముందుకు పోతుంది. భారత యువజన సర్వీసులు,క్రీడల శాఖ సౌజన్యాన్ని అందిస్తుంది.సామాజిక అవగాహన, సేవ అందిస్తుంది ఈ సెల్.బ్లడ్ షుగర్ టెస్ట్,కళ్ళు-పంటి చెకప్, ఇతర ఆరోగ్యపరీక్షలను చేసారు. విద్యార్థులకే గాక, ప్రజలకు ఆరోగ్యసేవలను అందించేందుకు ఈ సెల్ పనిచేస్తుంది .ప్రిన్సిపాల్,అరోరా పీజీ కాలేజీ ఎంబీఏ పంజాగుట్ట -డా.శిరీషా దేవరాజ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.సాయిచరణ్, ఫ్యాకల్టీ సభ్యులు, 200మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డా.అగర్వాల్ ఐ హాస్పటల్, క్లోవ్ డెంటల్,యశోధా హాస్పటల్, సంజీవని బ్లడ్ బ్యాంక్ సెంటర్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, ఇలైట్ కాస్మో..సంస్థల ప్రతినిధులు ఈ హెల్త్‌క్యాంప్‌లో పాల్గొన్నారు.

**IN THE COURT THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**

0.S.N0.950 OF 2025

BETWEEN:

BANDI RANGA RAO And others ... PLAINTIFFS

AND

THE TAHSILDAR, Balapur Mandal And others ... DEFENDANTS

D-2 ALL CONCERNED

PUBLIC NOTICE

The Plaintiffs had filed the above suit for Declaration to Declare the Plaintiffs as Legal Heirs of deceased Bandi Vidya Laxmi in respect of Plot No.28, admeasuring 202 sq.yds or 168.89 sq.mts in Sy.Nos.13 & 14, situated at Mamidipally Village, Saroornagar Mandal, Ranga Reddy District under Mamidipally Grampanchayat now Badanpet Nagara Panchayath and bounded on North: Plot No.27, South: Plot No.29, East: Plot No.21 and West: 25 feed Wide Road against the Defendants which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 20.01.2026 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)

Sd/- **K.SATYANARAYANA**

Advocate,

Budwel, Rajendranagar Mandal,

Ranga Reddy District.

**IN THE COURT OF HON'BLE Ist PRLJUNIOR CIVIL JUDGE - CUM-JUDICIAL MEGISTRAT OF FIRST CLASS AT: MALKAJGIRI**

O.S.No. 927 of 2025

BETWEEN:

Nagam Jayapal Reddy,& othrs ...Plaintiff

And

1. The Tahsildar Malkajgiri Mandal, Medchal District,
2. All Concerned. ... Defendants

WHEREAS the above-named Petitioner/ Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2.

You are i.e., D2 hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 09THday of January2026 at 10:30 O' Clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined experty.

(BY ORDER OF THE HON'BLE COURT)

Place: Malkajgiri

Date: 22.12.2025.

M/s **M.RAVINDER REDDY**
**PALLE RAJASHEKHAR**
**K.RAMESH GOUD**

ADVOCATES

H.No: 13-6-460/19, Mahesh Nagar,

Shivbagh, Near Gudimalkapur,

Vegetable Market, Hyderabad,

Telangana- 500028.

Cell No:9849157351.

# ఇండియాస్కిల్స్ పోటీల్లో కెఎల్ యూనివర్సిటీ విద్యార్థుల సత్తా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన ఇండియాస్కిల్స్ పోటీలు 2025లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష గుర్తింపు సాధించారు. అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో యూనివర్సిటీకి గర్వకారణంగా నిలిచారు. ఇండియాస్కిల్స్ 2025 తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీల్లో అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ విభాగంలో విద్యార్థి బి. హర్షిత్ సింగ్ తొలి స్థానం సాధించి జోనల్ స్థాయి పోటీలకు అర్హత పొందారు. తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ విభాగం నిర్వహించిన ఈ పోటీల్లో క్యాడ్ మోడలింగ్, మెకానిజం డిజైన్, 3డీ ప్రింటింగ్ ప్రక్రియలపై అభ్యర్థుల నైపుణ్యాలను కఠినంగా పరీక్షించారు. ఈ విజయంతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహించే గౌరవం హర్షిత్‌కు దక్కింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఇండియాస్కిల్స్ పోటీలు 202526లో కూడా కెఎల్ యూనివర్సిటీ విద్యార్థులు సత్తా చాటారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎన్. సాయి అనంత్ గోల్డ్ మెడల్ సాధించగా, కె. ఈషా సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో పరిమిత సంఖ్యలోనే అభ్యర్థులను ఎంపిక చేయడం విశేషం. ఈ సందర్భంగా యూనివర్సిటీ చాన్సలర్ ఇఆర్. కొనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల విజయాలు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాధారిత విద్యను అందించడంలో కెఎల్ యూనివర్సిటీ తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమన్నారు. అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ రంగానికి సిద్ధమైన ఇంజినీర్లను తయారు చేయడమే లక్ష్యంగా విభాగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వరల్డ్ స్కిల్స్ ఫ్రేమ్‌వర్క్ కింద నిర్వహించే ఇండియాస్కిల్స్ పోటీలు యువతలో నైపుణ్య ప్రాముఖ్యతను పెంపొందించడంతో పాటు గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణమైన సాంకేతిక ప్రతిభను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీల్లో కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ విద్యార్థులు సాధించిన విజయాలు అనుభవాత్మక అభ్యాసం, ఆవిష్కరణాత్మక విద్యలో సంస్థ నిబద్ధతను మరోసారి చాటుతున్నాయి.

## స్టాలిన్ నగర్ కాలనీలో రూ.4 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు

### పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో రూ. 4 లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ () ద్వారా సీసీ కెమెరాల ఏర్పాటు పనులను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పనులకు సహకరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి, కార్పొరేటర్ ఉప్పలపాటి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్ నగర్ కాలనీవాసులు వెంకటేష్, రాణి మోహన్, హనుమంతరావు, శ్యామల, సంగీత, రమేష్, జమీర్ బాయ్, రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ సిఎస్ ఇండియా ప్రాపర్టీ మాచ్ మేకర్స్‌కు 'బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు 2025

హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఇంటిగ్రేట్రేడ్ రియల్ ఎస్టేట్ మరియు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న హెచ్ ఆర్ సిఎస్ ఇండియా ప్రాపర్టీమ్యా చ్మేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పత్రిష్టాత్మక 'హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు 2025'ను కైవసం చేసుకుంది. నివాస గృహ ప్రాజెక్టులను కఠినమైన చట్టపరమైన పరిశీలన ద్వా రా లోన్-రెడీ (రుణానికిసిద్ధం) చేయడం మరియు గృహ కొనుగోలుదారులకు పారదర్శకమైన సమాచారాన్ని అందిస్తూ సులభతరమైన మార్గాన్ని చూపుతున్న కృషిని ఈ అవార్డు గుర్తించింది. హైబిజ్ టీవీ నుండిఈ పత్రిష్టాత్మక అవార్డును అందుకోవడం మాకు చాలా గర్వకారణంగా పస్తుత కాలంలో చాలామందిగృహ కొనుగోలుదారులు సరైన పణాళిక, చట్టపరమైన అవగాహన లేక తమ అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకుంటున్నా రు. పత్రి కొనుగోలుదారుడు 100% నమ్మకంతో, సరైన లోన్




ప్లాన్తో వెరిఫైడ్ హోమ్స్ సొంతం చేసుకోవాలనేమా లక్ష్యా నికిఈ అవార్డు ఒక గుర్తింపు, అని తెలిపారు.

# విశ్వబ్రహ్మణ సాహిత్యం



రాపాక ఏకాంబరా చార్యులు వీవీయల్ వలభోజు జ్యోతి కపిలవాయి లింగమూర్తి పెద్దోజు నాగేశ్వర్ రావు కొండూరి శ్రీదేవి రఘువీర్ ప్రతాప్ శోభిరాల..తదితర విశ్వ బ్రాహ్మణ రచయితలు (30) పుస్తకాలు 233 స్థాల్ బుక్ ఫెయిర్ లో అందుబాటులో ఉన్నాయి. ఈమేరకు రచయిత వలభోజు భాస్కరా చారి ఓ ప్రకటనలో తెలిపారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# జానో జాగో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్ సాహెబ్



చార్మినార్, మేజర్ న్యూస్: జానో జాగో సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్ సాహెబ్ నియమితులయ్యారు. ఈ మేరకు షేక్ ఇమామ్ సాహెబ్ కు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ కోదాడకు చెందిన ఇమామ్ సాహెబ్ ను తమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించాలమని, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, పట్టణ, మండల, గ్రామ కమిటీల నియామకానికి కృషి చేయాలని సూచించారు. ముస్లింలను రాజకీయంగా చైతన్యం చేయాలని, మత రహిత రాజకీయాలను ప్రోత్సహించాలన్న జానో జాగో సంఘం ఉద్దేశాన్ని ముస్లిం సమాజంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జానో జాగో సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని మాట్లాడుతూ ముస్లింల సమస్యలపై పోరాడుతూనే దేశంలోని మన సోదరవర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర మైనార్టీ వర్గాల సమస్యలపై సంఘీభావ ఉద్యమాలు చేపడతామని, ఆ దిశగా జానో జాగో సంఘం నేతలు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. జానో జాగో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఇమామ్ సాహెబ్ మాట్లాడుతూ తనకు ఇంతటి బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ కు, రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, పట్టణ, మండల, గ్రామీణ కమిటీల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

## పిల్లల భవిష్యత్తు పుస్తకంతోనే డా. హిప్నో పద్మా కమలాకర్

### ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : పిల్లల భవిష్యత్తు పుస్తకంతోనే బలపడుతుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. 38వ హైదరాబాద్ బుక్ ఫెస్టివల్ సందర్భంగా యన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో "పిల్లలు పుస్తకం సెల్ ఫోన్" అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో పిల్లల జీవితంలో సెల్ ఫోన్ వినియోగం పెరగిపోయిందన్నారు. దాని వల్ల వారి దృష్టి సామర్థ్యం, భావోద్వేగ వికాసం, ఓర్పు తగ్గిపోతున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే పుస్తక పఠన అలవాటు పెంపొందిస్తే పిల్లల్లో ఊహాశక్తి, లోతైన ఆలోచన, మానసిక స్థైర్యం బలప డతా యని ఆమె వివరించారు. సెల్ ఫోన్ పిల్లలకు తక్షణ ఆనందం ఇస్తే, పుస్తకాలు దీర్ఘకాలిక ఆనందంతో పాటు జీవితం ఎదుర్కొనే శక్తిని అందిస్తాయని డా. హిప్నో పద్మా కమలాకర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల చేతిలో సెల్ ఫోన్ పెట్టే ముందు, రోజుకు కనీసం కొంత సమయం పుస్తకాలతో గడిపేలా ప్రోత్సహి ంచాలని ఆమె సూచించారు. అలాగే, పిల్లలు మాటలను కాకుండా తల్లిదండ్రుల ప్రవర్తనను అనుకరిస్తారని పేర్కొన్నారు . ఇంట్లో పుస్తక పఠనం ఒక అలవా టుగా మారితే పిల్లల్లో సహజంగానే చదవాలనే ఆసక్తి పెరుగుతుం దని అన్నారు. పడుకునే ముందు కథలు చెప్పడం, పిల్లలతో కలిసి చదవడం వంటి చిన్న చర్యలు వారి మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావం చూపుతా యని ఆమె తెలిపారు. ఈ సదస్సు అనిశెట్టి రజిత వేదికపై జరిగింది. హైదరా బాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు యాకుబ్, తెలంగాణ బాలోత్సవం సుజాత , సోమయ్య, మమత,లయన్స్ క్లబ్ లియో చైర్ పర్సన్ జి.కృష్ణవేణీ, కోశాధికారి జయశ్రీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారని తెలంగాణ బాలోత్సవం నిర్వాహకులు తెలిపారు.

# సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,జగదీశ్వర్ గౌడ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో సంకల్ప్ ఫౌండేషన్ చైర్మన్ రోజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. అన్ని మతాల వారిని గౌరవిస్తూ ఐక్యత,సోదర భావనకు ప్రతీకగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. శాంతి, ప్రేమ, దయ, నీతి విలువలను విశ్వానికి తెలియజేసిన క్రీస్తు జన్మదినాన్ని భక్తిపూర్వకంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగను వాతావరణంలో, కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమంలో నాయకులు, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు స్థానికులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం,జగదీశ్వర్ గౌడ్,అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ జ్యోతి ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక పేద మహిళలు, వృద్ధులకు చీరలు మరియు బెడ్‌షీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలిపారు. వాడ వాడలో పండుగ వాతావరణం నెలకొనడంతో పాటు, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు ఇతరులకు సహాయం చేయడం ద్వారా పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యత మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే క్రిస్మస్ తాత చిన్నారులకు బహుమతులు పంచిపెట్టే దృశ్యాలు చూసి, సేవా భావం అలవడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు శ్రీకళ, మహిళా వైస్ ప్రెసిడెంట్ మల్లెల జయ, కుమారి, లక్ష్మి, కళ్యాణి, గౌసియా, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సునీల్, గిరి, వెంకట్ రెడ్డి, శశిధర్, భరత్, కార్తీక్, భాగ్యలక్ష్మి, శ్రీ జ్యోతి, హేమలత, రాజ్యలక్ష్మి, పార్వతమ్మ, పార్వతి, శాంతా, తస్వీర్ బేగం, శ్రీజ రెడ్డి, శశిరేఖ, మనమ్మ, స్వాతి, శ్రీహరి తదితరులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలి

## ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని హాయ్ రంగాలలో ప్రోత్సహించాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ అన్నారు. సెంట్ ఆడమ్స్ హై స్కూల్ (చిక్కడపల్లి) వార్షికోత్సవ వేడుకలు జ్ఞాన ప్రభ పేరిట రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొగ్గరపు దయానంద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే విద్యార్థులకు తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి వార్షికోత్సవ వేడుకలు దోహదపడతాయన్నారు. స్కూల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారిని ఆయా రంగలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులపై పిల్లలకు గౌరవం ఉన్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. సభకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు సమాజాన్ని ప్రేరేపించే విధంగా రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌటికె విఠల్‌కు "ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు

**- ప్రతి భారతీయ కుటుంబానికి సంపూర్ణ ఆర్థిక భద్రత అందించడమే నా నిరంతర లక్ష్యం**

**- దేశంలోని నంబర్1 చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్**

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : దేశంలోని ప్రముఖ వ్యాపార మీడియా వేదిక హైబీజ్ టివి నిర్వహించిన బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్2025 (3వ ఎడిషన్) కార్యక్రమంలో జీవిత బీమా రంగంలో అసాధారణమైన ప్రొఫెషనల్ సేవలందించిన ప్రముఖ బీమా నిపుణులు కౌటికె విఠల్ కి "ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్" అవార్డును మిస్ యూనివర్స్ తెలంగాణ కేష్వి చావుడా, ఏవీపీ చక్రవర్తి చేతుల మీదుగా కౌటికె విఠల్ కౌటికె ఆదిత్య లు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...నాలుగు దశాబ్దాలకు పైగా జీవిత బీమా రంగంలో నిరంతర సేవలందిస్తున్న కౌటికె విఠల్ ప్రస్తుతం (ఎల్ఐసి) కు అను బంధంగా దేశంలోని నంబర్1 చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా విశేష గుర్తింపు పొందారన్నారు. .



# కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన కాలనీలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, పాస్టర్లతో

**హాజరైన ఎమ్మెల్యే గాంధీ**

కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను శాంతి, ప్రేమ, సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# సిపిఐ కటౌట్ ఆవిష్కరణ

**డిసెంబర్ 26 పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కటౌట్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ దేశంలో సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అయ్యింది. అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నది. ప్రజల కోసం పనిచేస్తున్న క్రమంలో నిషేధానికి గురి అయ్యింది. నాయకుల పై అక్రమ కేసులు నమోదు అయ్యాయి. వేల ఎకరాలు కలిగిన భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి పేద ప్రజలకు పంచటం జరిగింది. భూ సంస్కరణలు , కౌలు దారుల రక్షణ చట్టం, ఆదివాసి ప్రాంతాలలో 1/70 యాక్ట్, ఇలా మొదలుకొని కార్మిక ,రైతాంగ కోసం అనేక హక్కులు, చట్టాలు సాధించడంలో కీలకపాత్ర పోషించింది. ఇంతటి చరిత్ర కలిగినటువంటి సిపిఐ పార్టీ జెండాలను 26 న అన్నిచోట్ల ఎగరవేసి,శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునియ్యడం జరిగింది. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ మాట్లాడుతూ బ్యాంకుల ,జాతీయకరణ, రాజభరణాల రద్దు కోసం పోరాటాలు చేసి విజయం సాధించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాల్ రాజు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఛాయా దేవి,సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి వెంకటేశం, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి,ధర్మేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మూర్తి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్, బాలకృష్ణ ,కళ్యాణ్ అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల కంటే నైపుణ్యం మీద దృష్టి పెట్టాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం పై దృష్టి సారించిన సామాజిక ఉద్యమమైన ఎగ్జామ్ థాన్ కు చెందిన టీ షర్ట్, లోగో, వాల్ పోస్టర్లను వివిధ రంగాల ప్రముఖులు ఆవిష్కరించారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజ్ మెంటర్ వ్యవస్థాపకుడు , చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, కావేరి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ప్రవీణ్ రావు, మార్షల్ ఆర్ట్స్ నిష్ణాతుడు జయంత్ రెడ్డి, డాక్టర్ సమరేందర్ రెడ్డి హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథి డాక్టర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ.. ఎగ్జామ్స్ కంటే కూడా విద్యార్థులు నైపుణ్యాల మీద దృష్టి పెట్టాలన్నారు. అప్పుడే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల బాధ్యత కూడా ముఖ్యమైనదని చెప్పారు. పిల్లలను తోటి వారితో పోల్చవద్దని హితవు చెప్పారు. కాలేజ్ మెంటర్ వ్యవస్థాపకుడు, చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలకు పరీక్షల సమయంలో కాన్ఫిడెన్స్ ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో పిల్లలను ఎదిగేందుకు అండగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖుల దీపారాధనతో ప్రారంభించారు.

# సత్కారం!! :



మయసభ /శయన దృశ్యం/ రామాంజనేయ యుద్ధం- పద్య నాటక దృశ్యాలను త్యాగరాయ గానసభలో ఆరాధన నాటకోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించారు. ఎన్.రామారావు సాయి లక్ష్మి మల్లాది వెంకట రమణ బీ ఎల్ శ్రీరామ్- లను ఆత్మీయంగా సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య ఆచార్య గౌరీ శంకర్ ఓలేటి పార్వతీశం లంక లక్ష్మి నారాయణ - అతిథులుగా హాజరయ్యారు. పురస్కార గ్రహీతలను అభినందించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## కాలనీలలో ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి: అమీనుద్దీన్, బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలిలోని వివిధ కాలనీలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరణ చేయాలని బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. బుధవారం ఆయన, ఆర్టీసీ కాలనీ, భరత్ నగర్, షఫీ నగర్, గణేష్ నగర్ కాలనీల ప్రజల తో తరలి వెళ్ళి కుషాయిగూడ డిపో మేనేజర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమీనుద్దీన్ మాట్లాడుతూ ఆర్టీసీకాలనీ, భరత్ నగర్, షఫీ నగర్, గణేష్ నగర్ కాలనీలకు గత కొన్ని నెలల క్రితం వివి ధ అభివృద్ధి పనులు చేపట్టడంతో ఆర్టీసీ బస్సులు నిలిపి వేశారని తెలిపారు. ఈ కాల నీలలో అభివృద్ధి పనులు పూర్తయి నెలలు గడిచి పోయినా, ఆర్టీసీ బస్సులు నడపక పోవడంతో ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా ప్రజల ఇబ్బందులను గమనించి ఈ సమస్యను పరిష్కరించాలని అమీనుద్దీన్ కోరారు. తమ వినతికి డిపో మేనేజర్ వేణు గోపాల్ సానుకూలంగా స్పందించారని, త్వరలో మౌలాలిలోని అంతర్గత కాలనీలలో ఆర్టీసీ బస్సులు నడుస్తాయని అమీనుద్దీన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఉషశ్రీ, రాణి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

### ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను నివారించండి : కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సాగర్ రింగ్ రోడ్ నుంచి గ్రీన్‌పార్క్ కాలనీ జంక్షన్ వరకు ఉన్న యూ-టర్న్లు, డివైడర్లు ఉన్న ప్రదేశాలలో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలను భాగస్వాములుగా చేసుకొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు, స్థానిక ప్రజల సహకారంతో వాహనాలపై రేడియం స్టిక్కర్లు అతికించి, రాత్రి సమయంలో ప్రమాదాలకు ఎక్కువగా కారణమవుతున్న యూ-టర్న్లు మరియు డివైడర్ల వద్ద భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, న్యూ ఇయర్ వేడుకల సమయంలో యువత వేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల అనేక మంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, యూ-టర్న్లు వద్ద జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం, వేగ పరిమితులను లెక్కచేయకపోవడం వల్ల ఎన్నో కుటుంబాలు తీరని దుఃఖంలో



మునిగిపోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు తన వంతుగా చిన్న ప్రయత్నంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టానని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదే విధంగా ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి పౌరుడు రోడ్డు భద్రతపై శ్రద్ధ వహిస్తే ప్రమాదాలు తగ్గి అనేక ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాదాలకు దూరంగా ఉండటమే నిజమైన అభివృద్ధి అని, ప్రజల ప్రాణాల రక్షణే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఐక్య రాజ్య సమితిలో బంగ్లాదేశ్ పైన ఫిర్యాదు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలిలో ఇంటర్నేషనల్ లాయర్ రాజేష్ కుమార్ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను తక్షణమే ఖండించవలసిందిగా కోరుతూ ఐక్య రాజ్య మండలిలో బుధవారం ఫిర్యాదు చేశారు. దీనిపై వాదోప వాదాలను పరిశీలించిన పిదప ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి కేసును పరిగణలోకి తీసుకొని కేసు నెంబర్ ను కూడా నిర్దేశించడం జరిగింది. కేసు నెంబర్ ఎంహెచ్ఎఫ్హెచ్ఎస్ 6 డిసి గా నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రపంచంలో హిందువుల మనోభావాలను దెబ్బ తీసే ఏ ప్రక్రియ అయినా ఏ దేశం అయినా సహించేది లేదనీ ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశం అవసరమైతే బంగ్లాదేశ్ ని కూడా ఆక్రమించుకొని హిందువులపై జరుగుతున్న ఊచకోతకు ముగింపు పలుకుతుందని సూచించారు. ఇది అతి త్వరలో చూడబోతారని కూడా హెచ్చరించారు. బంగ్లాదేశ్ , భారత దేశానికి ఎంతో మిత్ర దేశం అయినా బంగ్లాదేశ్ లో జరుగుతున్న రాజకీయ సంక్షోభం , మిలిటరీ సంక్లిష్టత వల్ల ఈ నాటి రాజకీయ పరిస్థితులు భారత దేశానికి మిత్రదేశంగా ఉండకపోవడం బాధాకరం అని అన్నారు. అతి త్వరగా బంగ్లాదేశ్ భారత ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలని , దీనికి ప్రపంచ దేశాల తోడ్పాటు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల మండలి కాక ప్రపంచ మానవ హక్కుల మండలితో పాటు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ , హ్యూమన్ రైట్స్ వాచ్, మైనారిటీ రైట్స్ గ్రూప్ ఇంటర్నేషనల్ లకు కూడా ఫిర్యాదు చేసామన్నారు. అతి త్వరలో ప్రపంచ దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలపై స్పందించకపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కూడా సంక్షోభంలోకి పోతుందఅని హెచ్చరించారు. అంతేకాక ఎక్కడో ఆఫ్రికాలో భారత దేశానికి చెందని ప్రజలు, నాయకులు కొట్టుకుంటే స్పందించే కే ఏ పాల్ బంగ్లాదేశ్ లో హిందువులను ఊచకోత కోస్తుంటే ఎక్కడికి వెళ్లారని కూడా ప్రశ్నించారు.

## ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

### పాపిరెడ్డి నగర్ కాలనీ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో బుధవారం మునికృష్ణ మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాపిరెడ్డి నగర్ కాలనీ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి వారితో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థిని విద్యార్థులందరికీ మినీ క్రిస్మస్ వేడుకలు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఆ దేవుని ఆశీర్వాదంతో విద్యారంగంలో ముందుకు వెళుతూ అందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, మోలుగు కిరణ్, మోజస్, గంగుల రాజిరెడ్డి, మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, సత్యప్రసాద్, వెంకట్రావు,



పుల్లారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హిమపాతాల వేళ మాస్కో మాయాజాలం భారతీయ పర్యాటకులకు 'వింటర్ ఇన్ మాస్కో' ప్రత్యేక ఆకర్షణ




బంజారాహిల్స్,మేజర్ న్యూస్:మంచుతో కప్పబడిన వీధులు, వెలుగులతో మెరిసే నగర వాతావరణం, రంగురంగుల ఉత్సవాలతో మాస్కో ఈ శీతాకాలంలో భారతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. డిసెంబర్ 1, 2025 నుంచి ఫిబ్రవరి 28, 2026 వరకు నిర్వహించే 'వింటర్ ఇన్ మాస్కో' కార్యక్రమంలో 400కు పైగా వేదికల్లో వెయ్యికి పైగా ఈవెంట్లు జరగనున్నాయి. ఐస్ స్కేటింగ్, 'జర్నీ టు క్రిస్మస్' పండుగ, సాంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజియంలు, బాలే షోలు, ఇండోర్ వినోదాలు పర్యాటకులకు మర్చిపోలేని అనుభూతిని అందించనున్నాయి. సరళీకృత ఈ-వీసా విధానం, భారతీయ ఆహార ఎంపికలు, ఆతిథ్య సేవలతో మాస్కో ఈ శీతాకాలంలో భారతీయులకు అత్యంత ప్రీతికర పర్యాటక గమ్యస్థానంగా నిలుస్తోంది.

## చేనేతలకు రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చేనేత కార్మికుల ఉపాధి సంక్షేమం కోసం ఈ నెల 29 న జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశంలో చేనేతల కు చేనేత ప్రత్యేక పాలసీ ఏర్పాటుచేసి చేనేత లకు రెండువేల కోట్లు బడ్జెట్లో నిధులను తక్షణమే కేటాయించి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతల కు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని చేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి కష్టానికి తగిన ఆదాయం లభించక అనేక ఇబ్బందులు పడుతూ వలసలు పోతూన్నరని ఆర్థిక ఇబ్బందులతో ఆకలి చావులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనే 37 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారని చిక్కా దేవదాసు ఆవేదన వ్యక్తం చేశారు. హ్యాండ్లూమ్ కార్పొరేషన్, టెక్స్టైల్ కార్పొరేషన్, పద్మశాలి కార్పొరేషన్, పవర్లూ మ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం లేదని, 12 సంవత్సరాలు గడుస్తున్నా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు ఎందుకు నిర్వహించడందని తక్షణమే నిర్వహించి టెస్కో కు పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి సంఘాలను బలోపేతం చేయాలని చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం పథకాలకు ఎలాంటి నిబంధనలు లేని మాదిరిగా చేనేత పథకాలకు కూడా ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా నేరుగా చేనేతల ఖాతాలో జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని చిక్కా దేవదాసు కోరారు.

# వెంకన్న స్వామి హుండీ లెక్కింపు

### 56 రోజులకు రూ 3,66,880 ఆదాయం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయం హుండీని లెక్కించారు. ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో బుధవారం స్వామి వారి హుండీ ని లెక్కించగా, 56 రోజులకు గాను రూ 3,66,880 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో, ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, ఆలయ జూనియర్ అసి స్టెంట్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com

గురువారం
25 డిసెంబర్ 2025

# పూర్ణోదయ హై స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

## వైద్య సదుపాయాన్ని వినియోగించుకున్న 8 వందల మంది విద్యార్థులు

## పద్మనాయక కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్, యం.ఎస్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి వారికి పూర్ణోదయ కృతజ్ఞతలు








వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపద్మనాయక కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ ఎస్‌కెడినగర్‌లోని పూర్ణోదయ హై స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. యం.ఎస్. రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి వారి సౌజన్యంతో, ఛైర్మన్ సి. రామచందర్‌రావు సహకారంతో బుధవారం పూర్ణోదయ పాఠశాలలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 8 వందల మంది విద్యార్థులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఆసుపత్రి వారు ఉచితంగా కళ్ల అద్దాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్ణోదయ హై స్కూల్ ఛైర్మన్ పి. అర్జున్‌రావు, కరస్పాండెంట్ పి. ఆదిత్య, పాఠశాల ఆధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమం సందర్భంగా తమ పాఠశాల విద్యార్థుల కోసం ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పద్మనాయక కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ వారికి, యం.ఎస్. రెడ్డి లచన్స్ ఆసుపత్రి వారికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు ఆర్.సుదర్శన్‌రెడ్డి, జి. హారిక, పి. సంధ్యారాణి పాల్గొన్నారు.


# దేశ, విదేశీ ప్రసిద్ధ రచయితల సాహిత్యం 'తెలుగు అనువాద' రచనలకు వేదిక 'ఛాయ'!-అరుణాంక్




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃఅతి తక్కువ కాలంలోనే ఛాయ పబ్లికేషన్స్ తెలుగు సాహితీలోకానికి చేరువైంది!ఇటీవల ఛాయ లిటరరీ ఫెస్టివల్‌నిర్వహించి తెలుగు సాహితీకారుల మనసు దోచుకున్నారు ఛాయ నిర్వహకులు.అరుణాంక్ (ఛాయ నిర్వాహకులు)మేజర్‌న్యూస్ తో తమ సాహితీప్రయాణాన్ని తెలిపారు... 8సంవత్సరాల ప్రయాణంలో 200పుస్తకాలు వేసామన్నారు. దేశీయ అనువాదాలు పుస్తకాలుగా తీసుకువచ్చామన్నారు. ఇటీవల విదేశీ-ప్రాజెక్టు పేరుతో పలు విదేశీ ప్రసిద్ధ నవలలు, సాహిత్యాన్ని తెలుగులోకి తీసుకువస్తున్నామన్నారు. బుకర్ ప్రైజ్‌పొందిన 6గురు రచయితలు, నోబెల్‌ప్రైజ్ పొందిన 4 రచయితల పుస్తకాలను తెలుగులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.పటిష్టమైన సంపాదక వర్గం ఛాయ కు ఉందని, స్టాండర్డ్ సాహిత్యాన్నే సాహిత్యానికి అందిస్తున్నామన్నారు. అతడే ఒక సముద్రం, తేజో తుంగభద్ర, తూర్పు గాలులు ,దేవరహస్యాలు,రామేశ్వరం కాకులు,మైరావణ..తదితర పుస్తకాలు ఛాయ నుండి వచ్చినవేనని చాలా పాపులర్ అయ్యాయని తెలిపారు.కేంద్ర సాహిత్య అకాడమీ పొందిన నవలలు ఛాయ నుండి రావడం తమకు ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తమ సంస్థ ద్వారా యువ ర చయితలు రాస్తున్న గొప్పసాహిత్యం వెలుగులోకి వస్తుందని అరుణాంక్ తెలిపారు.ప్రసిద్ధ రచయితల పుస్తకాలను ఉచితంగా వేసి సేల్స్‌అయ్యాక రాయల్టీ రచయితలకు అందిస్తున్న సంస్థ ఛాయ అని తెలిపారు.దేశంలోని వివిధ భాషల్లో లబ్దప్రతిష్టులైన కీర్తి పొందిన రచయితల సాహిత్యాన్ని తెలుగు వారికి పరిచయం చేస్తున్న సంస్థ 'ఛాయ' అని అరుణాంక్ తెలిపారు.

# సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకుని సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలని కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు జీహెచ్‌ఎంసి కమీషనర్ ఆర్వీ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు జి. పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రాంతం చారిత్రకంగా, పరిపాలన పరంగా ప్రత్యేకత కలిగి ఉందని, ప్రస్తుతం జీహెచ్‌ఎంసి పరిధిలో ఉండటంతో స్థానిక సమస్యలకు సరైన పరిష్కారాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. సికింద్రాబాద్ (పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాలలో) ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని, అభివృద్ధి పనులు వేగంగా జరిగే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ వినతి పై జీహెచ్‌ఎంసి



కమీషనర్ ఆర్వీ కర్ణన్ సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి ఉపాధ్యక్షులు మిట్టపల్లి బాబూరావు, శైలేందర్, కోశాధికారి అజీజ్, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యం


## కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయం : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా, కాలనీలలో మౌళిక సదుపా యాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నానని, అందులో భాగంగానే డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పద్మావతీ కాలనీలో 22 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులు, సాహెబ్‌నగర్ పటేల్‌గూడలో 22 లక్షల రూపాయలతో సంక్షేమ సంఘం భవన మరమ్మతుల పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని దశల వారిగా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే అన్ని కాలనీలలో మౌళిక సదుపాయలు కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతీ కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, పటేల్‌గూడ గ్రామ అధ్యక్షులు బోడ శేఖర్ ఆనంద్, అనంతవేణి కాలనీ అధ్యక్షులు అశోక్, పద్మావతీ కాలనీ ప్రధాన కార్యదర్శి కిషన్, ప్రధాన కార్యదర్శి బోడ దశరథ, ఉప్పల బాబు, కొంగర జంగయ్య, జెనిగె అశ్విన్‌కుమార్, జెనిగె నరసింహ, బోడ అంజయ్య, జెనిగె మొగిలే, కొంగరి అంజయ్య, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌యాదవ్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'డబ్బు సంపాదన ముఖ్యం కాదు, సమాజాన్ని చదవాలి'-శ్యామ్

## 'టైమ్ ట్రావెల్' తో ఓ వినూత్న ప్రేమ కథ!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః'ది స్కాటిష్ గర్ల్'(నవల)- శ్యామ్ మైల్‌స్టోన్ రచించారు. మూస,సంప్రదాయ పద్ధతి కాకుండా కొత్తగా రచన చేయాలనే సంకల్పంతో ఈ తెలుగు నవల రాసినట్లు శ్యామ్ పేర్కొన్నారు. ప్రేమ శాశ్వితమైంది అనే స్టోరీ లైన్‌తో టైమ్ ట్రావెల్‌లో కథ సుమారు 1000సంవత్సరాలు సాగుతుంది. వివిధ దేశాల్లో వివిధ కాలల్లో 'ప్రేమ'పయనిస్తుందని తెలిపారు. 7జన్మల బంధం అంటాం కదా, అలానే దేహాలు(మనుషులు),కాలాలు మారతాయి. ప్రేమ పరిణితి చెందుతూ సాగుతుందని శ్యామ్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఉండేలా కథ ఉంటుందన్నారు. ఓ మంచి సినిమా చూసిన అనుభూతినిచ్చే స్క్రిప్ట్, కొత్త శైలిలో కథనంతో నడుస్తుందని శ్యామ్‌తెలిపారు. బుక్ ప్రింట్‌లో, ఫోటోలకోసం రాజీపడలేదన్నారు. ఇంగ్లీషులో కూడా ఈ నవల అనువాదం చేస్తున్నట్లు తెలిపారు. లవ్ నెవర్ ఎండ్స్ ప్రేమకు చావులేదు అనేది అంతర్లీనంగా కథ నడుస్తుందని తెలిపారు.తాను ప్రత్యక్ష్యంగా 30దేశాలు తిరిగి అనుభవంతో ఈ రచన చేసినట్లు తెలిపారు. టైమ్‌ట్రావెల్ నవల ప్రత్యేకత అన్నారు. ఇది ఓ ప్రయోగాత్మక నవల అని శ్యామ్ తెలిపారు. మరో రెండు నవలలకు కథ తయారుగా ఉందని అవికూడా త్వరలో వస్తాయన్నారు.ఇది తన తొలి నవల అన్నారు శ్యామ్. సినిమారంగంలో తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. డబ్బు,మంచి ఉద్యోగం సంపాదించడం గొప్ప కాదని, ఎక్కువ ప్రాంతాలు తిరగాలని, మనుషుల్ని సమాజాన్ని చదవడమే నిజమైన జీవితమని శ్యామ్‌అన్నారు. మనం ఎలా ఉండాలనుకుంటామో ప్రకృతి దాన్నే మనకు ఇస్తుందని తాను నమ్ముతానని, గొప్పగా ఉండాలను కుంటే మన జీవితాలు అలానే గొప్పగా ఉంటాయన్నారు ఈ యువ రచయిత శ్యామ్ మైల్‌స్టోన్!

# వైదేహినగర్ నార్త్ కాలనీలో నేడు ఉచిత వైద్య శిబిరం

## కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలన్న కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ - సాయిస్థలి సంయుక్త ఆధ్వర్యంలో హిమాలయ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఈనెల 25 వ తేదీ గురువారం వైదేహినగర్ నార్త్ కాలనీలోని సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరంలో కాలనీల వాసులు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# సందేశం, విలువల కథల కాలం చెల్లింది!!-నిమ్మగడ్డ కార్తీక్ 'తపస్వి'

## రాయలనే ఉత్సాహం ఉన్నవారికి వేదిక నిస్తున్నాం!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః యువ రచయిత నిమ్మగడ్డ కార్తీక్(తపస్వి).'తపస్వి మనోహరం' పేరుతో ప్రచురణసంస్థ నెలకొల్పారు కార్తీక్.ఓ యాప్‌ను(టెక్నాలజీస్), డ్రీమ్స్ టేల్స్ ను నిర్వహిస్తున్నారు.తపస్వి కథలు, తుషార సరోవరం -కథలు,చిల్ అండ్ టేల్స్ హారర్ కథలు, హగ్స్ అండ్ కిసెస్(తెలుగు రొమాంటిక్ సొసైటీ)కథలను,ఇగేట్‌నవలను ఆయన తీసుకువచ్చారు. పలువురు రచయితల పుస్తకాలు 850 తీసుకువచ్చారు. కొండాపూర్‌లో కార్యాలయం , విజయవాడలో ప్రచురణలు జరుగుతున్నాయని కార్తీక్ తెలిపారు.ఈ కథలనీ ఫ్యామిలీ కథలని తెలిపారు. సందేశాలు ఇవ్వడం కోసం కథలు రాయడం లేదని తెలిపారు. ఆనందం కోసమే ఈ కథలు అని తెలిపారు. 2010కి ముందు సందేశం ఇచ్చే కథలు వచ్చాయి. ఇపుపడు అవిలేవన్నారు.జీవితాంతం ఏదో ప్రభుత్వ ఉద్యోగమో,ప్రైవేట్ ఉద్యోగమో చేసి రిటైర్‌మెంట్ వయస్సులో( 60-70 వయస్సు)కొందరురచనలు చేస్తున్నారని, క్వాలిటీ లేకున్నా రాయాలనే వారి తపనకు తాము డిజిటల్ మ్యాగ్జైన్ ద్వారా ప్రోత్సహించడమే గాక పుస్తకాలను ప్రచురిస్తున్నామన్నారు. వేరే భాషలోని కథలు, ఓటీటీ సినిమాలు,సీరియల్స్ చూసి ఆ మూసలో కథలు రాస్తున్నారని కార్తీక్ తెలిపారు.విలువలు సంప్రదాయాలు ,సందేశాల కథలు ఇప్పుడు రచయితలు రాయడం లేదని కేవలం ఏదో రాయలనే తపన, ఉత్సాహంతో రాస్తున్న కథలే వస్తున్నాయని కార్తీక్ తెలిపారు

# విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం

## - గీతంలో ఆర్ట్ స్కేప్-25 పేరిట మూడు రోజుల వేడుకలు - ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో నృత్యం, సంగీతం, దృశ్య కళలను వేడుకగా జరుపుకునే మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవం 'ఆర్ట్ స్కేప్-25'ను విజయవంతం గా నిర్వహించారు.జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, లలిత, ప్రదర్శన కళల విభాగాధిపతి డాక్టర్ లలిత సింధూరిల సమక్షంలో ఈ ఉత్సవాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. మొదటి రోజు విద్వాన్ డి.శ్రీనివాస్ 'డివైన్ స్ట్రింగ్స్' పేరిట నిర్వహించిన వీణా కచేరీ మంత్రముగ్ధులను చేసి, శుభారంభాన్ని అందించింది. ముత్తుస్వామి దీక్షితార్ స్వరపరిచిన 'మహాగణపతిం'కీర్తనతో ప్రారంభమై, ఒక శుభప్రదమైన, ఉత్తేజకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. దీని తరువాత త్యాగరాజ ప్రసిద్ధ కీర్తనలైన 'బ్రోవభారమా', 'నగుమోము'లను ఆలపించారు. ఇవి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కచేరీకి వయోలిన్ పై దినకర్, మృదంగంపై రామకృష్ణ, ఘటంపై చంద్రకాంత్ సహకారం అందించి, ఈ ప్రదర్శనకు మరింత వన్నె తెచ్చారు.రెండవ రోజు, విద్వాన్ ఆనందు మురళి కర్ణాటక గాత్ర కచేరీతో ప్రారంభమైంది. ఆయన గంభీర నటరాగంలో డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన పదవవర్ణంతో కచేరీని ప్రారంభించారు. వివిధ వాగ్గేయకారుల కూర్పులను ప్రదర్శిస్తూ, ఆయన శైలీపరమైన బహుముఖ ప్రజ్ఞను, సంగీత గాంభీర్యాన్ని ప్రదర్శించారు. సదాబహార్ 'హరివరాసనం'తో ముగిసి, శాశ్వత ముద్ర వేసింది. మృదంగంపై విద్వాన్ టి.పి.బాలసుబ్రహ్మణ్యన్, వయోలిన్ పై విద్వాన్ కౌండిన్య ఆయనకు సహకరించారు. దీని తరువాత, విద్వాన్ అంజు అరవింద్ అందించిన మనోహరమైన భరతనాట్య ప్రదర్శన జరిగింది. ఆమె ప్రధాన అంశంగా 'నవరసమోహన'ను, ఆ తరువాత 'శ్రీరామచంద్ర కృపాలు' భజనను ప్రదర్శించారు. ఆమె భావప్రకటనతో కూడిన అభినయం, లయబద్ధమైన నైపుణ్యం ఎంతగానో ప్రశంసలందుకున్నాయి. ఈ ప్రదర్శన పూర్వి రాగంలో తిల్లనాతో ముగిసి, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది. చివరి రోజు, దర్భా సోదరీమణులు- విద్వాన్ హరిణి, విద్వాన్ మృదురవళి అందించిన హృద్యమైన నేపథ్య గాత్ర ప్రదర్శనతో ప్రారంభమైంది. వారి ప్రదర్శన స్పష్టత, సౌందర్యాత్మక ఆకర్షణతో విభిన్న సంగీత ప్రక్రియలను ఆవిష్కరించింది. వారితో పాటు తబలాపై విద్వత్ సాయి కిరణ్, వేణువు-కీబోర్డుపై విద్వత్ సాయి రాఘవ సహకారం అందించారు.విద్వత్ పి.బి.వైష్ణవి ఉత్సాహభరితమైన కూచిపూడి కచేరీతో ఆర్ట్ స్కేప్-25 ముగిసింది. ఆమె తిరుప్పావైని ప్రార్థనా రచనగా ప్రారంభించి, తరంగం ప్రధాన అంశంగా వ్యక్తీకరణతో కథ చెప్పడం ప్రేక్షకులను ఆకర్షించింది.కళాత్మక నైపుణ్యం, ఉత్సాహభరితమైన వేడుకగా ఆర్ట్ స్కేప్-25 నిలిచింది. విద్యార్థులలో సాంస్కృతిక వారసత్వం, సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడం లో గీతం యొక్క నిబద్ధతను చాటిచెప్పింది.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ లో క్రిస్మస్ వేడుకల్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల వ్యవస్థాపకులు శిరీష భవాని శంకర్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో చిన్నారులు వారి ఆటపాటలతో అలరించారు. క్రిస్మస్ పండుగ గురించి వివిధ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. ఉపాధ్యాయురాళ్ళు సీక్రెట్ సాంట రూపంలో వచ్చి పిల్లలను ఆశ్చర్యానికి గురి చేయడమే కాకుండా మిఠాయిలను చిన్నచిన్న కానుకలను బహుకరించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ ఉషా మీనాక్షి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి ఉపాధ్యాయులే మూలం

## సీబీఐ మాజీ జేడీ వి.వి.లక్ష్మీనారాయణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ సమగ్రాభివృద్ధి అనేది విద్యార్థులు, ఉపాధ్యాయుల పురోగతిపై ఆధారపడి ఉంటుందని సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. నగరంలోని ఓ హోటల్ లో బుధవారం జరిగిన హైబిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్-25 కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు 20కి పైగా పురస్కారాలు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డా.ప్రీతిరెడ్డి, సెల్ కాన్ గ్రూప్ ఛైర్మన్, ఎండీ వై.గురుస్వామి నాయుడు, టీవీ-5 న్యూస్ డైరెక్టర్ శ్రీనివాస్ మూర్తి, లైఫ్ స్పాన్ ప్రతినిధి నరేంద్ర రామ్ నంబుల, టీజీ, ఏపీ ఐఓసీఎల్ సీజీఎం ఏఆర్వీ బద్రీనాథ్, హైబిజ్ టీవీ ఎండీ ఎం.రాజ్ గోపాల్, హైబిజ్ వన్ ఫౌండర్ ఎండీ డా.జె.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అనధికార ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## - ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ - పాఠశాల విద్యాశాఖ ఆడిషనల్ డైరెక్టర్‌కు ఏఐవైఎఫ్ బృందం వినతి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్,మెరిట్, స్కాలర్ షిప్ టెస్టులు పేరిట అనధికార ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో లక్డీ కపూల్ లోని పాఠశాల విద్యాశాఖ ఆడిషనల్ డైరెక్టర్ కె. లింగయ్య కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంగిస్తూ టాలెంట్,మెరిట్, స్కాలర్ షిప్ టెస్టుల పేరిట అనధికార పరీక్షలను నిర్వహిస్తున్నాయన్నారు. ఈ అనధికార పరీక్షలను ఏఐవైఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. టాలెంట్, మెరిట్, స్కాలర్ షిప్ టెస్టులను విద్యా వ్యాపారంగా నిర్వహించొద్దని అనేక సందర్భాల్లో పాఠశాల విద్యాశాఖ చెప్పినా కార్పొరేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా తమ అక్రమ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు అధికమయ్యాయని ,వీటికి కారణాలు కూడా విద్యార్థులను విద్యాపరంగా విభజించడమేనని ఆరోపిస్తున్నామన్నారు. విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంగిస్తూ




సెక్షన్13నునీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వాలని, లేకుంటే అనధికార పరీక్షలను నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్. బాలక్రిష్ణ పాల్గొన్నారు.

## సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలేలో 15 మంది పోటీదారులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఎస్‌టీ సూపర్ సింగర్ పోటీ గ్రాండ్ ఫినాలే వచ్చేనెల జనవరి 4న జరగనుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో మొత్తం 15 మంది పోటీదారులు పాల్గొననున్నారు. బుధవారం నిర్వహించిన రెండో ఆడిషన్‌లో 45 సంవత్సరాలు, అంతకు పైబడిన వయస్సు గల మొత్తం 34 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. వీరిలో 18 నుంచి 45 సంవత్సరాల వారి నుంచి 5 మంది, 45 సంవత్సరాలకు పైబడిన వారి నుంచి 10 మందిని గ్రాండ్ ఫినాలేకు ఎంపిక చేశారు. 18 నుంచి 45 సంవత్సరాల వారిలో కనక పిట్టి, ప్రశాంత్ దేవ్ గుప్తా, రోహన్ అగర్వాల్, సందీప్ అగర్వాల్ వికాస్ అగర్వాల్ ఉన్నారు. 45 సంవత్సరాలకు పైబడిన వారిలో అమిత్ అగర్వాల్, అనూప్ అగర్వాల్, అశోక్ బన్సల్, దీపక్ అగర్వాల్, మాణిక్ లాల్ అగర్వాల్, నిధిష్ సింఘల్, శిఖా అగర్వాల్, ఉమేష్ అగర్వాల్, విశాల్ అగర్వాల్ విశ్వనాథ్ అగర్వాల్ ఎంపికయ్యారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, కార్యదర్శి వికాస్ కేశన్, ఖజానాదారు అంచల్ గుప్తా, సహ కార్యదర్శి డా. సీమా జైన్, నిర్వహణ కమిటీ చైర్మన్ డా. దిలీప్ పంసారి, వైస్ చైర్మన్ మహేంద్ర అగర్వాల్ తదితరులు మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజాలు చేసి రెండో ఆడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమాజ పదాధికారులు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపి విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ భేష్ : నోరి సత్యమూర్తి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి అన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి, ఈస్ట్ ఆనంద్ బాగ్డి డివిజన్ పరిధిలోని దొడ్లబస్తీ లో గల అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్క డ చిన్నారులకు అందుతున్న భోజన నాణ్య తను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ప్రతిరోజు గుడ్డు, మధ్యాహ్నం పప్పు, అన్నం, గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు పాలు, గుడ్డు, పప్పు అన్నం అందజేస్తుందని ఆయన తెలిపారు. గది లోపల పిల్లలకి అవగాహన కల్పించే విధంగా వివిధ రకాల పక్షుల జంతువుల చిత్రాలు చక్కగా పెయింట్ చేయబడి ఆహ్లాద కరంగా ఉందని మెచ్చుకున్నారు. ఈ కేంద్రాని కి సుమారు 25 మంది చిన్నారుల ప్రతి రోజు వస్తుంటారని, వారికి రోజు పాలు, వారానికి రెండుసార్లు గుడ్లు అందజేస్తారని తెలిపారు. మహిళలు, చిన్నారుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి మంచి పౌష్టికాహారం అందిస్తుండటంతో ఇక్కడ విద్య నేర్చుకునేందుకు విద్యార్థులు ఉత్సాహంగా వస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రం నిర్వాహకులకు ఆయన అభినందన లు తెలియజేశారు. వారికి అవసరమైన చిన్న చిన్న సౌకర్యాల కల్పనకు దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నోరి సత్య మూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మ య్య, రాము, రామకృష్ణ, రవి, అంగన్ వాడి కేంద్రం టీచర్ భాగ్యలక్ష్మి, సహాయకురాలు చంద్రకళ, ఆశ వర్కర్లు హేమలత, లలిత, తులసి తదితరులు పాల్గొన్నారు



# పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలి




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా,రిలేదీక్షలు నిర్వహించారు .జేఏసీ ఛైర్మెన్ కే.లక్ష్మయ్య,తులసీ సత్యనారాయణ, బీన్‌వీవీ క్రిష్ణ ప్రసాద్ ,సుభాని, కే.అచలేశ్వరి, మంచిరెడ్డి, ఆంజనేయులు,కే.గౌడ్, బి.నారాయణ, జి.జనార్ధన్‌రెడ్డి,ఎస్.శాంతకుమార్ శాస్త్రి, పొన్నం నర్సింహా రావు, కొక్కుల దేవేందర్(లైబ్రరీ),ఎ ం.భరత్‌రెడ్డి తదితర జేఏసీ నేతలు పాల్గొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యూటీని వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని జేఏసీ ఛైర్మెన్ కే.లక్ష్మయ్య కోరారు. 30మందికి పైగా పెన్షనర్లు గత 2సంవ్సతరాల్లో చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పెన్షనర్ల చావులు ప్రభుత్వానికి లెక్కలేదా?అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. పెన్షనర్ల బెనిఫిట్స్ చెల్లించేందుకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలన్నారు. 2024 ఏప్రిల్ నుండి రిటైరైన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ ఒకే మొత్తంలో వెంటనే చెల్లించాలనట కే.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పెన్షనర్ల మొర వినే నేతలు లేకుండా పోయారని, ఎన్నాళ్ళీ ఎదురు చూపులని ఆయన ప్రశ్నించారు. రెండు సంవత్సరాలైనా మా డబ్బులు మా కివ్వరా?-అని లక్ష్మయ్య ప్రశ్నించారు.ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు వారికి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ సకాలంలో రాక అప్పులు ఈఎంఐ లు కట్టలేక, పిల్ల పెళ్ళిళ్ళు, చదువులు ఆగిపోయి అవమాన భారంతో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటుండుగా మరికొందరు వృద్ధాప్యంలో అనేక రకాల రుగ్మతలతో ఆసుపత్రుల పాలై ఖర్చులు భరించలేక ప్రభుత్వం పెన్షనరీ బెనిఫిట్స్ ఇవ్వక రిటైర్ ఉద్యోగులు జీవితాలు దుఃఖభరితమయ్యాయని నేతలు వాపోయారు. హెల్త్‌కార్డులు పనిచేయడం లేదన్నారు .కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు రిటైర్ ఉద్యోగుల కోసం చేస్తున్న చట్టాలు, జీవోలు రిటైర్ ఉద్యోగుల భవిష్యత్తుకు, జీవితానికి భంగంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్ ఉద్యోగుల కు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తీర్చడంలో విఫలమైందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. 33 జిల్లాల్లో అన్ని కలెక్టరేట్ల ఎదుట రిటైర్ ఉద్యోగులు తమ హక్కు ల సాధనకు రిలేదీక్షలు చేస్తున్నారని, ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల రిటైర్‌ఉద్యోగులు హాజరయ్యాయరని నేతలు తెలిపారు. తమ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని రిటైర్ ఉద్యోగుల జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ ఏసుప్రభు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.. శాంతి, ప్రేమ బోధనలుగా ఏసుప్రభువు ఇచ్చిన సందేశంతో ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు... అలాగే విద్యార్థులు జీవితంలో వారు అనుకున్నది సాధించాలని వారికి దేవుడి చల్లని దీవెనలు ఉండాలని కోరారు.

## వినియోగదారుల హక్కు రక్షణ చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి

### మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : వినియోగదారుల హక్కు రక్షణ చట్టంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. తెలంగాణ వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం దినోత్సవ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రకుమార్ పాల్గొని మాట్లాడారు. వినియోగదారుల భారతీయ రక్షణ హక్కు చట్టంలో ప్రాణానికి, ఆస్తికి హాని కలిగించే వస్తువుల సేవల నుండి రక్షణ పొందే హక్కు ఉందన్నారు. తూనికల కొలతల అధికారి శ్రీవల్లి మాట్లాడుతూ.. వినియోగదారులు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోలు వస్తువులపై బిల్లుతో పాటు గడువు తేదీని సరిచూసుకోవాలని సూచించారు. వినియోగదారుల ఉత్పత్తులపై ముద్రించిన ఎమ్మార్పీపై స్టిక్కర్లను అతికించడం చట్టవిరిద్ధరమన్నారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి అవగాహన సదస్సులు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్ డి శ్రీనివాసులు మాట్లాడుతూ .. దుకాణదారుడు ఏదైనా వస్తువులు అమ్మేటప్పుడు ధర్మాన్ని పాటించినట్లయితే ఎలాంటి చట్టాలు అవసరం లేదన్నారు. కొంతమంది తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ధర్మాన్ని అనుసరించకపోతే ఎన్ని చట్టాలు వచ్చిన ఫలితం ఉండదన్నారు. సంస్థ చైర్మన్ రామానుజ స్వామి మాట్లాడుతూ .. వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని కోరారు. వినియోగదారుల చట్టం ప్రయోజనాలను కాపాడటంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. భారత రాష్ట్రపతి వినియోగదారుల రక్షణ చట్టాన్ని 1986 డిసెంబర్ 24న ఆమోదించడంతో జాతీయ వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని వివరించారు. వైజాగ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ దేవ సాంబమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ దైవ నిధి, హైదరాబాద్ వైస్ చైర్మన్ కే.కామరాజు, అమెరికా ముఖ్య ప్రతినిధి డేవిడ్ థామస్ వివిధ రాష్ట్రాలకు చెందిన మట్టా నాగరాజు , వీరభద్రరావు, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ హిరణ్మయి , అప్పల రాజు, దేముడు, సుబ్బారావు, బోస్ బాబు, మూర్తి, ఈశ్వరుడు, రిషి తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతి మార్చుకో అన్నందుకే భార్యపై భర్త దాడి

### ప్రాణాలు కోల్పోయిన భార్య



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో భర్త చేతిలో భార్య మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోకుల్ ప్లాట్స్‌లో రాజు, విజయలక్ష్మి అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి గత ఎనిమిదేళ్లుగా నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా రాజు జల్సాలకు అలవాటు పడి కుటుంబాన్ని పట్టించుకోవడం తగ్గించాడు.భర్త రాజు జల్సాలకు అలవాటు పడి ప్రవర్తన మార్చుకోవడం లేదని భార్య విజయలక్ష్మి పదే పదే సూచించడంతో ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయి. భర్త వ్యవహారంపై అతడి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లుతుండగా రాజు అడ్డుకుని వాగ్వివాదానికి దిగాడు. ఆగ్రహంతో విజయలక్ష్మి పై దాడి చేయడంతో ఆమె స్పృహ కోల్పోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించి నప్పటికీ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే ఈ హత్యకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. ఇద్దరు చిన్నపిల్లలు తల్లిని కోల్పోవడంతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. కేసుపై సమగ్ర విచారణ కొనసాగుతున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.

## వాకో కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో విజయం సాధించిన మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

- విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేసిన గద్దె విజయ్‌నేత
- బెస్ట్ ఫర్మామెన్స్ విధ్యార్థులకు గిఫ్టలు అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:మేడ్చల్ జిల్లాలో జరిగిన వాకో కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని మాస్టర్ ఫిట్‌నెస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు విజయం సాధించారు. విజేతలకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక వేత్త గద్దె విజయ్‌నేత చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. గద్దె విజయ్‌నేత సహకారంతో పోటీల్లో బెస్ట్ ఫర్మామెన్స్ కనబరిచిన విద్యార్థులకు బాక్స్ గిఫ్టలు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌నేత మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ అనేది నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. మార్షల్ ఆర్ట్స్‌తో మానసిక, శారీరక ధృడత్వం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ సతీష్‌రెడ్డి, శివ, వెంకట్, విధ్యార్థులు నాగపతి, ఆనంద్, గంగ, ధీరజ్, శ్రీధర్, అర్జున్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బైండోవర్‌ను ఉల్లంఘించిన రౌడీషీటర్ అరెస్ట్

- జైలుకు తరలించిన బాలానగర్ డీసీపీ
- కఠిన చర్యలు కొనసాగుతాయని డీసీపీ హెచ్చరిక
- బాలానగర్ పోలీసులను అభినందించిన సైబరాబాద్ సీపీ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: బైండోవర్ షరతులను ఉల్లంఘించిన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరుమోసిన రౌడీషీటర్ తెల్పిటియా అర్జున్ సింగ్ అలియాస్ జోగి (24)ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ బాలానగర్ సురేష్ కుమార్ రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్న బాలానగర్ డీసీపీ చర్యలను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అభినందించారు. బాలానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... బాలానగర్‌లోని సిక్కు బస్తీ నివాసి, ఫ్యాబ్రికేషన్ వర్కర్ అయిన అర్జున్ సింగ్‌పై పలు నేరారోపణలు ఉన్నాయి. అతని నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను, ఈ ఏడాది జూలై 7, 2025న ఒక సంవత్సరం కాలానికి ఎంసీ నెంబర్. 42/2025 ప్రకారం అతనికి బైండోవర్ విధించారు. అయితే, బైండోవర్ అమలులోకి వచ్చిన రోజునే అర్జున్ సింగ్ మళ్లీ నేర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ఆరోపణలు వచ్చాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా ప్రయత్నం కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఈ చర్య అతని బాండ్ షరతులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా పరిగణించిన బాలానగర్ పోలీసులు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ సురేష్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఉల్లంఘన తీవ్రత దృష్ట్యా, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బుధవారం, డిసెంబర్ 24, 2025న సంచలన నిర్ణయం తీసుకున్నారు. అర్జున్ సింగ్‌ను మిగిలిన బాండ్‌ఓవర్ కాలం అంటే జూలై 6, 2026 వరకు రిమాండ్‌కు తరలించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కఠిన చర్యలపై సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, డీసీపీ సురేష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ రౌడీషీటర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు. బాండ్‌ఓవర్ అయిన నేరస్థులు ఎవరైనా షరతులను ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపించబడదు అని గట్టిగా హెచ్చరించారు.

## ఎఫ్.ఐ.ఐ.టి.–జె.ఈ.ఈ. విద్యా సంస్థ నగరంలో నిర్వహించే టాలెంట్ పరీక్షలకు ఏలాంటి అనుమతులు లేవు–డి.ఈ.వో. ఆర్.రోహిణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎఫ్.ఐ.ఐ.టి.–జె.ఈ.ఈ. విద్యా సంస్థ హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ, సికింద్రా బాద్,మాదాపూర్‌నందు అనధికారి కంగా డిసెంబరు,28వ తేదిన టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఆలాంటి పరీక్షలకు విద్యా శాఖనుంచి ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని హైదరాబాద్ జిల్లా విద్యా శాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యా శాఖనుంచి ప్రభుత్వం నుంచి ఏలాంటి అనుమతి లేనందున ఈ సంస్థ నిర్వహించే టాలెంట్ పరీక్షల విషయంలో తల్లిదండ్రులు ఈవిషయంలో తగిన జాగ్రత్త వహించాలని,విద్యార్థులేవ్వరు అట్టి టాలెంట్ పరీక్షకు హాజరు కాకూడదని డి.ఈ.ఓ. ఆర్.రోహిణి ప్రత్యేకంగా జారీ చేసిన ఓ ప్రకటనలో కోరారు.

## న్యూ ఇయర్ వేడుక సంతోషంగా జరుపుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రజ నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక పను చేసి పోలీస్ స్టేషన్లో జరుపుకునే పరిస్థితి తీసుకురాకూడదంటూ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. బుధవారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పబ్బు, రిసార్ట్ మరియు హోటల్స్ యాజమాన్యంతో సమావేశమైన కమిషనర్ సుధీర్ బాబు డిసెంబర్ 31 ఈవెంట్ లో తీసుకోవలసిన జాగ్రత్త పర్మిషన్లపై అవగాహన కల్పించారు. ఎవరైనా సెలబ్రిటీలని సినీ ఆర్టిస్ట్ లని కార్యక్రమాలకు ఆహ్వానిస్తే ముందుగా సమాచారం ఇవ్వాలని వారికి తగ్గట్టుగా ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. న్యూ ఇయర్ వేడుకలలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడ్డ, డ్రగ్స్ లాంటివి వినియోగించిన ఆర్గనైజర్లు కూడా బాధ్యులవుతారని హెచ్చరించారు.

# నేడు నరేన్ గార్డెన్స్ మియాపూర్‌లో 26వ పద్మశాలి మేళా

- పద్మశాలి కుల బాంధవులకు స్వాగతం
- కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలి
- పద్మశాలి రాష్ట్ర ఉద్యోగ సంఘం నాయకులు డాక్టర్ మార్త రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో 26వ పద్మశాలి మేళా నిర్వహించబడునని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉద్యోగ సంఘం నాయకులు డాక్టర్ మార్త రమేష్ కోరారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ పద్మశాలి మేళాలో ప్రతి ఏడాది వేలాదిమంది పాల్గొంటున్నారని ఈ సంవత్సరం కూడా అదేవిధంగా హాజరు కావాలని ఆయన కోరారు. ప్రియమైన పద్మశాలి కుల బంధువులారా ముందుగా మీకు నమస్కారం. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ పద్మశాలి మేళాలో వధూ వరుల పరిచయ వేదిక, మహిళలకు, పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించబడును. ఈ మేళా కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, సినీ నటి, నటులు హాజరవుతున్నారు. ఈ



మేళా కార్యక్రమంలో ప్రముఖులకు సన్మానం చేయబడునని తెలిపారు. ఈ మేళాకు మీరు కూడా కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. హాజరైనటువంటి అందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ మార్త రమేష్ తెలిపారు. ప్రత్యేకించి పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకులు సైతం బంధుమిత్రులతో 26వ పద్మశాలి మేళాకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వెంటనే రోడ్డు మరమ్మతులు మొదలు పెట్టాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పాత జాతీయ రహదారిపై భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ పనుల కారణంగా ప్రజ కొన్ని నెలగా అనేక ఇబ్బందు అనుభవిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు అనేక సార్లు తెలియజేసినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో, బుధవారం ఆయన పరిశీలించి, ఇకనైనా వీలైనంత త్వరగా రోడ్డు మరమ్మతు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏఈ హేము నాయక్, జలమండలి మేనేజర్ రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు స్థానికు తదితరు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా తెలంగాణ మహిళా కమీషన్ నిలిచి,మహిళా బాధితులనుంచి దరఖాస్తుల స్వీకరణ

### కమీషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహిళలకు అండగా తెలంగాణ మహిళా కమీషన్ నిలిచి,మహిళా బాధితులనుంచి దరఖాస్తులను స్వీకరించి, వారికి అండగా నిలిచి తగిన న్యాయం చేస్తుందని తెలంగాణ మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ మహిళా కమీషన్ ఆధ్వర్యంలో "నారీ న్యాయ్–హియర్ హర్ ఔట్" అనే బహిరంగ విచారణ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లానులంచి ఉద్యోగ,గృహ హింస వేధింపులు,వివక్ష,ఆర్థిక,సైబర్ క్రైమ్ తదితర సమస్యలకు సంబంధించిన మహిళా బాధితులను ఆమె స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ఉదయం 10.00 గంటలనుంచి మధ్యాహ్నం 2.30 గంటలవరకు కొనసాగిందని ఈ విచారణలో సుమారు 100 మందికిపైగా మహిళా బాధితులు తమ ఫిర్యాదును చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ను,జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని,ఉమెన్ సేఫ్ట్ డి.సి.పి.లు,డా. లావణ్య,టి. ఉషారాణి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారిలు ప్రత్యేకంగా బాధితుల సమస్యలను విని,తగు పరిష్కారాలు సూచిస్తూ సంబంధిత శాఖలనుంచి చర్యలు,పెండింగ్ ఫిర్యాదులపై నివేదికలను కోరారు. మహిళల ఆవేదనను విని, వారికి తగిన న్యాయం చేకూరేలా, త్వరితగతిన అవసరమైన చర్యలు చేపట్టేలా చూడడానికి "న్యారీ న్యాయ్–హెయిర్ హర్ ఔట్" అనే బహిరంగ విచారణ ఏర్పాటు చేసి,ఇందులో వివిధ విభాగాలను విచారణలో భాగస్వామ్యం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అధిక శాతం ఫిర్యాదులు గృహ హింసపై అందాయని,ఏక్కువ ఫిర్యాదుల్లో నిందిఉలు ఎన్.ఆర్.ఐ.లే ఉండడంవల్ల ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ దృష్టికి తీసుకువెళ్ళి తగిన పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషన్ కార్యదర్శి పద్మజా రమణ,సభ్యులు షాహిన్ అఫ్రోజ్,ఈశ్వరిబాయ్,శుద్ధం లక్ష్మి,గద్దల పద్మ,కొమ్ము ఉమాదేవి యాదవ్,ఏ. రేవతిరావు,జిల్లా సంక్షేమ శాఖల అధికారులు అక్కేశ్వర్‌రావు,రాజేందర్, ప్రవీణ్‌కుమార్, ఆర్. కోటాజీ,ఆశన్న, ఇలియాజ్ అహ్మద్‌తోపాటు వివిధ శాఖల అధికారులు,వివిధ జోన్ల పోలీస్ అధికారులు,సఖి నిర్వాహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి

### ఖైరతాబాద్ పెద్ద గణేశ్ వద్ద దీపోత్సవం



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ పెద్ద గణేశ్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నేత, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర, రాష్ట్ర స్థాయి నేతలు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని అటల్ బిహారీ వాజ్‌పేయికి దీపాల వెలుగుతో ఘన నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను నేతలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ వారు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు ప్రభు జననం గురించి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తీగల శ్రీశాంత్ గౌడ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ విశిష్టత గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఏసుక్రీస్తు పుట్టుక వాటి తరువాత జరిగిన పరిణామాలను వారు చక్కగా వివరించారు. జీసస్ సందేశం ఆయన బోధనలు లోకానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్ గౌడ్, ప్రిన్సిపల్ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల మనో వికాసానికి సైన్స్ ఫెయిర్‌లు

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పిల్లల మనో వికాసానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదం చేస్తాయని, అవి వారిలో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంచుతాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం ప్రియదర్శిని మోడల్ హై స్కూల్, ప్రకాశం పంతులు నగర్ నగర్ లో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో తమ ప్రతిభను కనపర్చిన పిల్లలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, వీరు దేశ భవిష్యత్తుకు నాంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ సమీర్, అధ్యాపకులు, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, నారాయణ, షాకీర్, మల్లం శ్రీనివాస్, తోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డులకు సౌకర్యాలు కల్పించడంలో సంస్థలు ముందుండాలి : ఐజీ రమేష్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:
ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సౌకర్యాలు కల్పించడంలో, హక్కులు కల్పించడంలో సంస్థల అధినేతలు ముందుండాలని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రమేష్ అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కరానికి తీసుకోవాల్సిన చర్యల పై సమగ్రంగా చర్చించేందుకు అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఏ పి ఎస్ ఏ ) మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెల్ఫేర్ సమ్మిట్ ను నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు చేస్తున్న కషి ఎనలేనిదని, కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు మరిచిపోలేమని ఐజీపోలీస్ రమేశ్ అన్నారు. వారి సేవానిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఇదే విధంగా సెక్యూరిటీ గార్డులు ప్రతి ఒక్కరిలో భగవంతుడ్ని చూస్తూ సేవ చేయాలన్నారు మరోవైపు వారికి సరియైన సౌకర్యాలు కల్పించడంలో కంపెనీ అధినేతలు ముందుండాలని పోలీసు డిపార్ట్ మెంట్ కూడా వారికి అన్ని రకాలు సహాయసహకారాలు అందించడానికి ముందుంటుందని తెలిపారు
ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలను పెంచడం, వేతన సవరణ చట్టం వంటి అంశాలపై చర్చించారు. 44 వేల క్రితం ప్రారంభమైన ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థ ప్రాముఖ్యత వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ఆప్సా పనిచేస్తుందని అన్నారు. ఇందులో చర్చించిన అంశాలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీపోలీసు రమేశ్ రెడ్డి, మాజీ డీజీపీ స్వరణ్ జీత్ సేన్ , ఆప్సా చైర్మన్ భాస్కర్ రెడ్డి, సక్యూరిటీ టుడే ఎడిటర్ జీబీ సింగ్ పాల్గొన్నారు.

# మాసబ్ ట్యాంక్‌లో డ్రగ్స్ కొరియర్లు పట్టుబాటు

## ఇద్దరు విదేశీ మహిళల అరెస్టు కొకైన్, ఎండీఎమ్ఏ స్వాధీనం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:
మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ అక్రమ రవాణా వ్యవహారం లో పోలీసులు కీలక విజయం సాధించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా బుధవారం న ఇద్దరు విదేశీ మహిళలను డ్రగ్స్ కొరియర్లుగా పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అరెస్టయినవారు ఎమెలీ ములిండే క్యాథీ హంచిబిలా (29 సంవత్సరాలు, జాంబియా నేటివ్), ఎల్లెనా కాసాకటిరా (48 సంవత్సరాలు, మలావీ నేటివ్). ప్రస్తుతం వీరిద్దరూ ముంబై బోరివలి ప్రాంతంలో నివసిస్తున్నట్లు గుర్తించారు.విచారణలో వెల్లడైన సమాచారం మేరకు, ఈ నెల 18 న బంజారా హిల్స్‌లోని జీవీకే మాల్ వెనుక భాగంలో నైజీరియా డ్రగ్స్ పెడ్లర్ సూచనల మేరకు 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎమ్ఏ డ్రగ్స్‌ను రూ.2,60,000కు అప్పగించినట్లు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. అనంతరం ముంబైకి తిరిగి వెళ్తున్న సమయంలో మాసబ్ ట్యాంక్ పోలీసులు వారిని పట్టుకున్నారు.అరెస్టు సమయంలో నిందితుల నుంచి రూ.2,50,000 నగదు, ఒక తప్పుడు పాస్‌పోర్టు, రెండు మొబైల్ ఫోన్లు, బస్ ప్రయాణానికి సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్‌పై కూడా లోతైన విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

# కలిసికట్టుగా పనిచేసి చంద్రాయన్‌పల్లిని అభివృద్ధి చేసుకుందాం

- ఉమ్మడి కలకొండ నుండి విడిపోయి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటై యేండ్లు గడుస్తున్నా చంద్రాయన్‌పల్లి నేటికి సరైన అభివృద్ధికి నోచుకోలేదు
- గ్రామం నుండి సంద్రాల్లగడ్డతాండ, రెడ్డిపురం, వితాయిపల్లి, నల్లవారిపల్లి తదితర గ్రామాలు,తాండాల రహదారులన్ని బిటిగా మార్చేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో కృషి
- పార్టీలు, సంఘాలకతీతంగా చంద్రాయన్‌పల్లి సమగ్రాభివృద్ధికి పాలకవర్గం చేపట్టే కృషిలో ప్రతి ఒక్కరు భాగస్థులు కావాలి
- చంద్రాయన్‌పల్లి గ్రామాభివృద్ధిపై నూతన సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24): మాడ్గుల మండలం ఉమ్మడి కలకొండ గ్రామ పంచాయతి నుండి విడిపోయి చంద్రాయన్‌పల్లి ప్రత్యేక గ్రామ పంచా యతిగా ఏర్పాటై యేండ్లు గడుస్తున్నా నేటికి సరైన అభివృద్ధికి నోచు కోలేక పోయిందని ఆ గ్రామ నూతన సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి అన్నారు. చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి పరిధిలోని వితాయిపల్లి గ్రామం మొదలు సంద్రాల్లగడ్డతాండ, తోడేలుగుండుతాండ, రెడ్డిపురం, నల్లవారిపల్లి గ్రామాలకు యేండ్ల కాలంగా సరైన రోడ్డు సౌకర్యం లేక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో చంద్రాయన్‌పల్లి నుండి ఆయా గ్రామాలు, తాండాల రహదారులన్నింటిని బిటిరోడ్లుగా మార్చేందుకు శాయశక్తులా కృషిచేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులంతా ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి బుధవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలంతా చంద్రాయన్‌పల్లి గ్రామాభివృద్ధిని కాంక్షించి ఈనెల 17న తనను గ్రామ ప్రథమపౌరురాలిగా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని కాపాడుకుంటూ పంచాయతి పాలకవర్గసభ్యులు, ప్రజలు, స్థానిక నాయకులు, యువత, మాజీ ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో తమ గ్రామపంచాయతిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలుచేస్తున్నదని, తమ గ్రామసమస్యలన్నింటిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలకు నివేదించి ప్రజాసమస్యల పరిష్కారానికి పాలకవర్గం కృషిచేస్తుందని వివరించారు. అంతేగాకుండ గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలందరికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చంద్రాయన్‌పల్లిని సమస్యలు లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి పేర్కొన్నారు.

# సురేందర్ రెడ్డి కుటుంబానికి పరామర్శ



హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి అకాల మృతి పై టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బుధవారం సురేందర్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న మధుయాష్కి నాగోల్ స్నేహపురి కాలనీలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేందర్ రెడ్డి తల్లి లక్ష్మీదేవి, సతీమణి ఉమాదేవి, కుమారుడు దీక్షిత్ రెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పారు. సురేందర్ రెడ్డి మరణం కుటుంబానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీకి సురేందర్ రెడ్డి అందించిన సేవలు మర్చిపోలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. పార్టీ అన్ని విధాలుగా వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం డివిజన్ల అధ్యక్షులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, నాయకులు కొండోజు శ్రీనివాస్, శ్రీనాథ్, ఉరిపక్క రవికుమార్, రిజ్వాన్, సాములేటి సాయి, అజీజ్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన సభను విజయవంతం చేయాలి




కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ అధ్యక్షులు దూస వెంకటేష్ ముదిరాజ్ కోరారు.బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన సభ గోడ పత్రికను విడుదల చే శారు. తెలంగాణ ముదిరాజ్ కార్పోరేషన్ ఆద్వర్యంలో ఈ నెల 30న నగరంలోని రవీంద్రభారతిలో ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్యఅతిథులుగా మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్,ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పోరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు పాల్గొంటారని, ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి సతీష్, మండల నాయకులు ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, చెన్నకేశవులు ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24): క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మణికొండ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ కృపాకరం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, బిఆర్ఎస్ మనికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ పాల్గొని కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సందేశం మార్గం మరియు శాంతి, ప్రేమ, సహనం, సేవ మన జీవితాలకు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శైలజ, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, లక్ష్మీశ్రీ, ఉపేందర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, నరేందర్, గంగాధర్, రూపరెడ్డి, సంతోష్, పెంటారెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.